


## జిల్లా పరిషత్ ఉద్యోగికి ఆర్థిక సహాయం అందజేసిన జడ్పీచైర్‌పర్సన్



**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 21,ప్రభాతవార్త** జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయం నెల్లూరులో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేయుచున్న షాకీరభాను తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఉన్నందున నెల్లూరు జిల్లా ప్రజాపరిషత్ ఉద్యోగులు అందరూ తమ వంతు ఆర్థిక సహాయంగా 1,33,000 రూపాయలను జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, ఎన్‌డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ బి.చిరంజీవి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో



**ఉలవపాడు, సెప్టెంబర్21,ప్రభాతవార్త** ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ జరగాలని మందకృష్ణ మాదిగ జాతీయ రహదారుల రాస్తారోకో పిలుపులో భాగంగా ఉలవపాడు మండలంలో మన్నేటికోట అడ్డరోడ్డు వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మహాజన సోషలిస్ట్ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ రావినూతల ముత్తు మాదిగ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని ప్రారంభం నుండి తమ మద్దతు తెలుపుతుందని బిజెపి గల్లీ నుండి ఢిల్లీ నాయకత్వం వరకు ఎస్సీ వర్గీకరణకు అనుకూలమని మూల సిద్ధాంతమైన అంత్యోదయ చిట్టచివరి వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందాలని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 100రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చినటువంటి ఈ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ 9సంవత్సరాలు గడిచిన ఎస్సీ వర్గీకరణ జరగకపోవడాన్ని బిజెపి ప్రభుత్వాన్ని దోషిగా నిలబెడతామని మాదిగలకు ఇచ్చిన మాటపై బిజెపి ప్రభుత్వం ఉంటుందో,లేదు తేల్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ గౌడపేరు కాంతారావు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ చదలవాడ కిట్టు మాదిగ, ఆశీర్వాదం, ఏలియా మాదిగ, సురేంద్ర మాదిగ, జాషువా, వెంకటేశ్వర్లు, శ్రీను, నవీన్, గోపాల్, కోటి, శ్రీనాథ్, బన్నీ, జైకుమార్, దేవి, సహాయం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో ఒరిస్సా మహిళ ఆత్మహత్య



**తోటపల్లిగూడూరు, సెప్టెంబరు 21,ప్రభాతవార్త** మండలంలోని మహాలక్ష్మీపురం గ్రామంలో శరత్ హెచ్చరిలో పనిచేస్తూ సమీప గుమల్లపాలెంలో నివాసముంటున్న జోగి ప్రధాన్ భార్య ప్రమీల ప్రధాన్(43) గురువారం కటుంబ కలహాల కారణంగా ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై జంపాని కుమార్ మీడియాకు తెలిపారు. మృతి చెందిన మహిళ చాలా కాలంగా భర్తతో విభేదించి మరొకరితో సహజీవనం సాగించేదని తెలుస్తుంది. ఈ నేపథ్యంలో తరచూ విభేధాలు తలెత్తడంతో ఆతన్మత్యకు పాల్పడినట్లు మృతురాలి కుమార్తె, స్థానికుల ద్వారా తెలుస్తుంది. ఈ విషయమై ఎస్సై జంపాని కుమార్ మాట్లాడుతూ పోస్టుమార్టం ద్వారా అన్ని విషయాలు తెలుస్తాయని ఆయన తెలిపారు.

## అవినీతిలో నెంబర్ వన్ వైసిపి




**కావలి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త** అవినీతిలో నెంబర్ వన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు విమర్శించారు. టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మాలేపాటి ఆధ్వర్యంలో కావలి టిడిపి కార్యాలయంలో చేపట్టిన రిలేనిరాహారదీక్షలు గురువారం నాటికి 8వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో మాలేపాటితో పాటు కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నేతలు, మైనారిటీ విభాగం సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కూర్చున్నారు. నేను సైతం-బాబు కోసం అనే బోర్డును ఏర్పాటు చేసి అందులో సంతకాలు చేశారు. ముస్లిం మైనార్టీ సోదరులు మధ్యాహ్నం పార్టీ కార్యాలయ ఆవరణలోనే నమాజు చదివారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడారు. ముస్లిం మైనార్టీ సోదరి, సోదరీమణులతో ఈ రోజు రిలేనిరాహారదీక్ష జరగడం చాలా ఆనందంగా వుందన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబునాయుడుని అరెస్ట్ చేయడం పట్ల జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వైకాపాకు తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి కావాలనే రాజకీయకక్షతో చంద్రబాబుని జైల్లో పెట్టించారన్న భావన ప్రతి ఒక్కరిలో వ్యక్తమవుతుందన్నారు. తాత్కాలికంగా చంద్రబాబుని జైల్లో కూర్చోబెట్టి ఆనందం పొందగలరేమో కానీ వాటిని ఎప్పటికీ నిరూపించలేరని తెలిపారు. రాబోయే ఎన్నికలలో వైసిపి ఓటమి తప్పదని హెచ్చరించారు.

## నేడు చేజర్లలో జగనన్నకు చెబుదాం

**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 21,ప్రభాతవార్త** ఆత్మకూరు నియోజకవర్గం చేజర్ల మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10గంటలకు జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హరినారాయణన్ తెలిపారు. జిల్లా, మండల స్థాయి అధికారులు హాజరయ్యే ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని గ్రామాల ప్రజలు తమ సమస్యలపై అర్జీలను అందజేయాలని ఆయన కోరారు. గ్రామస్థాయిలో సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## పేడూరులో పంటకోత ప్రయోగాలు



**తోటపల్లిగూడూరు, సెప్టెంబరు 21,ప్రభాతవార్త** మండలంలోని పేడూరు గ్రామంలో సర్వే నెంబరు 246 నందు అర్థ గణాంకశాఖ, వ్యవసాయ శాఖలు సంయుక్తంగా వ్యవసాయ సహాయకులు ద్వారా నిర్వహించిన పంట కోత ప్రయోగాన్ని జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి కార్యాలయ ఉపగణాంకాధికారిణి వై.శోభారాణి పర్యవేక్షించారు. వ్యవసాయ విస్తరణాధికారి హరిబాబు వ్యవసాయ సహాయకులు శివకుమార్, సుమంత్‌లు ప్రయోగాన్ని నిర్వహించి యాప్ ద్వారా ఫలితాలను అప్‌లోడ్ చేయగా అధికారులు ఈ ప్రయోగ నిర్వహణా విధానాన్ని పర్యవేక్షించారు. ప్రయోగానంతరం దిగుబడి అంచనాలను వారు పరిశీలించారు. తోటపల్లిగూడూరు మండల పరిధిలో నేటి వరకు జరిగిన ప్రయోగ ఫలితాల సరళిని బట్టి ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో దాదాపుగా సాధారణ దిగుబడలు నమోదవుతున్నట్లు గమనించామని మండల గణాంకాధికారి రాంప్రసాద్ తెలిపారు. ఈ ప్రయోగక్షేత్రంలో ప్రయోగ నిర్వహణలో తోటపల్లిగూడూరు వీఏఏలు విద్యాసాగర్, వినీల్, క్షేత్రం సాగుదారులు పాల్గొన్నారు.

## చేజర్లకు కలెక్టర్ రాక నేడు

**చేజర్ల, సెప్టెంబర్21,ప్రభాతవార్త:** చేజర్ల మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం 9గంటలకు జరిగే జగనన్న కు చెబుదాం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ హాజరవుతారని చేజర్ల తహసిల్దార్ పి.విజయ్ తెలిపారు. ఈసందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల ప్రనజలకు వారి కున్నసమస్యలను అర్జీ రూపంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతిపత్రంలో రూపంలో ఇవ్వాలని సూచించారు. ఈవిషయాన్ని అన్ని గ్రామాల్లో దండోరా ద్వారా తెలియజేయమన్నారు. మండల అధికారులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా తెలియజేయాలి



**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త** ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మర్ రివిజన్‌లో భాగంగా జిల్లాలో నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల మార్పు తదితర అంశాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా తెలియజేయాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో స్పెషల్ సమ్మర్ రివిజన్-2024లో భాగంగా ఓటర్ల నమోదు మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ తదితర అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ హరినారాయణన్ వారాంతపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియపై ఏవైనా సూచనలు ఉంటే సంబంధిత ఈఆర్‌ఓల దృష్టికి తీసుకురావాలని కోరారు. జిల్లాలోని 8 నియోజకవర్గాల పరిధిలో ప్రస్తుతం 2,303 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, కొత్తగా 8 పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించామని, వాటిలో కందుకూరు నియోజకవర్గంలో 2, కోవూరు నియోజకవర్గంలో 1, నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 3, సర్వేపల్లి నియోజకవర్గంలో 2 ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతిపాదించిన 8 పోలింగ్ కేంద్రాలతో కలుపుకొని మొత్తం పోలింగ్ కేంద్రాలు సంఖ్య 2,311కు చేరనుందని కలెక్టర్ తెలిపారు. 1350 మంది ఓటర్లు కలిగిన పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైతే అదపు పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్, ఈఆర్వోలను ఆదేశించారు. ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా కార్యక్రమం కింద అక్టోబరు 17వ తేదీన డ్రాఫ్ట్ పబ్లికేషన్ ప్రచురించడం జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మర్ రివిజన్‌లో భాగంగా ఇంటింటి సర్వేలో గుర్తించిన, పెండింగ్‌లో ఉన్న అన్ని ఓటరు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను పారదర్శకంగా పరిష్కరించడంతో పాటు తప్పులు లేని స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి జిల్లా యంత్రాంగం అనేక జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, వీటికి సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్, రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, సర్వేపల్లి, కోవూరు నియోజకవర్గఆల ఈఆర్‌ఓలు వికాస్ మర్మత్, మాలోల, ఓబులేషు, ఎంఆర్ఆర్ ప్రేమ్‌కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, వైఎస్సార్‌సీపీ ప్రతినిధి టి.సురేంద్రబాబు, టీడీపీ ప్రతినిధి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, భువనేశ్వర ప్రసాద్, బీజేపీ ప్రతినిధి బి.శ్రీనివాస్, బీఎస్పీ ప్రతినిధి శ్రీరామ్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి ఆర్.ధరణి కుమార్, తదితరులు పాల్గొనగా వర్చువల్‌గా కందుకూరు, ఆత్మకూరు, కావలి, ఈఆర్‌ఓలు శోభిక, కరుణకుమారి, శీనానాయక్‌లు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా నిమజ్జన ఏర్పాట్లు



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 21,ప్రభాతవార్త** వినాయక చవితి పండుగ సందర్భంగా నగర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల నిమజ్జనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లు పూర్తి చేశామని నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ తెలియజేశారు. ఇరుకళల పరమేశ్వరి ఆలయం సమీపంలోని నిమజ్జనం ఘాట్ వద్ద వసతులను కమీషనర్ గురువారం పర్యవేక్షించారు. కమీషనర్ మాట్లాడుతూ నిమజ్జన కార్యక్రమం కోసం ఘాట్ వద్ద భారీ క్రేన్‌లు, మరబోట్లు, బారికేడ్లు ఏర్పాటు, రాత్రి పూట లైటింగ్, సీసీ కెమెరాల నిఘా పర్యవేక్షణ, ట్రాఫిక్ కంట్రోల్ నిమిత్తం మైక్ అనౌన్స్‌మెంట్ తదితర వసతులు కల్పించామని తెలిపారు. పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో కార్మికులు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లను కేటాయించి ట్రాక్టర్లు, చెత్త సేకరణ ఆటోలతో ఘాట్ ప్రాంగణం నిరంతరం పరిశుభ్రంగా ఉండేలా పర్యవేక్షిస్తున్నామని కమీషనర్ వివరించారు. నిమజ్జనం జరిగే చెరువు ప్రాంతంలో ఆకులు, పూలు, ఇతర వ్యర్థాలు వేయకుండా భక్తులకు నిరంతరం సూచనలు చేస్తూ ఉండాలని స్థానిక సిబ్బందిని ఆదేశించారు. ఘాట్ ప్రాంగణం వద్ద అన్ని రక్షణా చర్యలతో పాటు, భక్తుల కోసం మంచినీటి సౌకర్యం కల్పించామని కమీషనర్ తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసే నిమజ్జన విగ్రహాలను ప్రణాళికాబద్ధంగా ఘాట్ ప్రాంతానికి తీసుకొచ్చేలా అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేసేలా జాగ్రత్తలు తీసుకుంటున్నామని కమీషనర్ తెలియజేశారు. ఇంజనీరింగ్ శానిటేషన్ విభాగం అధికారులు, పాల్గొన్నారు.

## జై బోలో.. గణేష్ మహరాజ్‌కి జై









ఫోటోలు: నందా మాల్యాద్రి



# జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే పారదర్శకంగా చేపట్టాలి



**కోవూరు, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ సర్వే పారదర్శకంగా చేపట్టాలని జిల్లా క్షయ , ఎయిడ్స్, కుష్ట నియంత్రణ అధికారి జగనన్న ఆరోగ్య సురక్ష నోడల్ అధికారి డాక్టర్ షేక్ ఖాదర్‌వలి అన్నారు. కోవూరు మండలం నేతాజీనగర్ ప్రాంతంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో సైతం అందరికీ వైద్య సేవలు అందాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 7 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేపట్టి అవసరమైన వారికి మరింత మెరుగైన వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. త్వరలో చేపట్టనున్న ఈ శిబిరాల్లో నలుగురు స్పెషలిస్ట్ డాక్టర్లచే ఈ శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇటువంటి మంచి అవకాశాలను ప్రభుత్వం కల్పించిందని, దీనిని దృష్టిలో పెట్టుకుని త్వరలో చేపట్టనున్న ఈ శిబిరాలను ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సూపర్‌వైజర్ దిలీప్, ఆరోగ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## లక్షా పదివేలు పలికిన గణపతి లడ్డు



**వరికుంటపాడు, సెప్టంబర్21,ప్రభాతవార్త** :మండలంలోని గొల్లపల్లి సంఘం నందు జరిగిన వినాయకచవితి ఉత్సవాలలో బాగంగ మూడవ రోజు నిర్వహించిన లడ్డువేలంపాటలో మండలంలోనే భారీస్తాయిలో లక్షా పదివేలరూపాయలకు ఆవుల మధుసూదన్ రావు పాటపాడి దక్కించుకున్నారు. గత మూడేళ్ళగ వరుసగ ఆ యనే లడ్డుపాటను దక్కించుకోవడం విశేషం. ఈసందర్భంగ ఆవుల మధుసూదన్‌రావు మాట్టాడుతు గణనాదునిపై భక్తిపాటవాలతోనే లడ్డును దక్కించుకుంటున్నట్లు తెలిపారు. లడ్డు దక్కించుకున్న ప్రతిసారి తనకు అనేక రకాలుగ కలసివస్తుందని తెలిపారు .అనంతరం ఉత్సవకమిటి సభ్యులు ఆవుల మధుసూదన్‌రావు తలపై లడ్డును వుంచి మేళతాళాలతో తరలించారు. అనంతరం నిర్వాహకులు ఆయనను ఘనంగ సన్మానించారు.

## వేలంలో వేలాది రూపాయిలు పలికిన గణేష్ లడ్డులు



**రాపూరు, సెప్టంబరు21ప్రభాతవార్త** వినాయక చవితి సందర్బంగా మండలంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక వినాయకుని విగ్రహాల వద్ద వినాయకునిచేతిలో వుంచిన వినాయక లడ్డు వేలం పాటలో వేలాది రూపాయిలు పలికారు. రాపూరులోని పడమర వీధిలో వున్న వినాయకుని చేతిలోని పెద్ద లడ్డు రూ. 30 వేలు, చిన్న లడ్డు రూ. 5 వేలకు రెండు లడ్లను జెమ్స్ ఇంగ్లీషు మీడియంపాఠశాల కరస్పాండెంట్ బులగాకుల మునీంద్రా రెడ్డి వేలం పాటలో దక్కించుకున్నారు. కొత్తపేటలోని గణేషుని చెతిలోవున్న లడ్డును రాపూరుకు చెందిన బాలాజీ రూ. 20,500కు వేలం పాటలో దక్కించుకున్నారు. దీంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో వినాయకుని లడ్డులు వేలం పాటలో వేలాది రూపాయిలు పలికాయి. వేలం పాటలో లడ్డు దక్కించుకున్నజెమ్స్ స్కూల్ కరస్పాం డెంట్ బులగాకుల మునీంద్రా రెడ్డికి పూలమాల వేసి ఘనంగా సత్కరించి స్వామి వారి లడ్డును నిర్వాహకులు అందజేశారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన తహసిల్దారు



**సీతారామపురం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని అయ్యవారిపల్లి ,సింగారెడ్డిపల్లి సచివాలయాలను గురువారం తహసిల్దారుఎం.వి. సుధాకర్‌రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు,మూమెంట్ రిజిష్టర్ సిబ్బంది యొక్క విధినిర్వహణ రిజిష్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ప్రతి ఒక్క సచివాలయ సిబ్బంది సచివాలయం పనివేళలో అందుబాటులో ఉండాలని ,బయెమెట్రిక్ కచ్చితంగా వేయాలని,సాయింత్రం 3 గంటల నుండి 5 గంటల వరకు అందరు అందుబాటులో ఉండి స్పందన కార్యక్రమం నిర్వహించాలని సచివాలయంలో సేవలను పెంచాలని తెలిపారు. ఈకార్యక్రమంలో విఆపిఆర్‌డి భార్గవి,సచివాలయ సిబ్బంది,వాలింటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## అక్షర చైతన్యంపై శిక్షణ




**అనుమసముద్రంపేట, సెప్టెంబర్21,ప్రభాతవార్త:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అక్షర చైతన్యం-2పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల 24వ తేదీన అభ్యాసకులకు జరిగే అంత్య పరిక్షకు సంబంధించి అబ్జర్వర్‌లకు, ఇన్విజిలేటర్లకు, వెల్ఫేర్ అసిస్టెంట్స్‌కు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని 23సెంటర్లలో 1235మంది అభ్యాసకులకు అంత్య పరిక్ష 3గంటల పాటు నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి బోయిళ్ళ పద్మజారెడ్డి హాజరయ్యారు. ఆమె ఈసందర్భంగా మాట్లాడుతూ వయోజనులకు విద్యను అందించాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అనంతరం అభ్యాసకులకు పెన్సిల్స్, ఏరేజర్స్ అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ భాస్కర్, మండల విద్యాశాఖాధికారులు ఎం.జ్యోతి, డి.సాయిప్రసాద్, అడల్ట్ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ అంకారావ్, సిఆర్‌పిలు , సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే గర్భిణీలకు సంపూర్ణ ఆరోగ్యం




**చేజర్ల, సెప్టెంబర్21,ప్రభాతవార్త:** పోషకాహారంతోనే గర్భిణీలు, బాలింతలు , చినారుల్లో పోషకాహార లోపం అధిగమించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జాతీయ పోషణ మాసోత్సవాలను నిర్వహిస్తున్నామని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సురేఖ తెలిపారు. ఈసందర్భంగా చేజర్ల మండలంలోని కాకివాయి మెయిన్ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణఅభియాన్ కార్యక్రమం గురించి గర్భవతులకు, తల్లులకు , చిన్నారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట ఆలడుతూ ఆహారంలో ప్రతిరోజు పండ్లు, ఆకు కూరలు తీసుకునే విధంగా చూడాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని గర్భిణీలు, ఉపయోగించుకోవాలన్నారు. ఎలాంటి రక్తహీనత లేకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండే విధంగా ఆహారపదార్థాలను తీసుకోవాలని సూచించారు. చిరుధాన్యాల వలన కలిగే లాభాలను వారికి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్మి సుబ్బానాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహేశ్వర్‌రెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు భాగ్యమ్మ, వెంకటరమణమ్మ, లక్ష్మీదేవి, విజయ్‌కుమారి, వసంత , ప్రసన్న, అనూరాధ , సిబ్బంది తదితర పాల్గొన్నారు

## సేవా పక్వాడాలో అన్నదానం చేసిన రెడ్‌క్రాస్




**కావలి రూరల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త** ఈ నెల 17 నుండి అక్టోబరు 2వ తేది వరకు నిర్వహిస్తున్న సేవా పక్వాడాలో భాగంగా గురువారం కావలి రూరల్ మండలం కొనదిన్నె గిరిజన కాలనీలో కావలి రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 200 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్బంగా రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్ మాట్లాడుతూ సేవా పక్వాడా సందర్భంగా దేశ వ్యాప్తంగా ప్రతి ప్రాంతంలో కనీసం ఐదు రక్తదాన శిబిరాలు, ఐదు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాము కోరిన వెంటనే గ్రామీణ వైద్యులు డాక్టర్ తాళ్లపాళెం రవిబాబు, ముసునూరు ఇందిరమ్మ కాలనీ గణేష్ ఉత్సవ సమితి ద్వారా 200 మందికి భోజనాలు సమకూర్చడం జరిగిందన్నారు. ఈ నెల 25వ తేది కావలి, ఉదయగిరి నియోజకవర్గాల పరిధిలో మెగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు పద్మావతి, వెంకటేశ్వరరెడ్డి, కృష్ణవేణి, టీం సేవియర్స్ వినీల్, సుశాల్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ శాంతి దినోత్సవం




**కావలి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త** దగదర్తి మండలంలోని నారాయణపురం ప్రాథమిక పాఠశాలలో అంతరా ్జతీయ శాంతిదినోత్సవం ర్యాలినీ నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయులు చీదరాల చెన్నయ్య మాట్లాడుతు ఐక్యరాజ్యసమితి దేశాలన్ని ప్రతి సంవతరం సెప్టెంబర్ 21 వ తేదిన అంతర్జాతీయ శాంతి దినో త్సవాన్ని జరుపుకోవాలని తీర్మానించడం జరిగిందని అన్నారు. అంతర్జాతీయ కాల్పుల విరమణ, అహింస, శాంతి సోదరభావాల సాదన కోసం ఎటువంటి అల్లర్లు,ఘర్షణలు లేకుండా శాంతియుత జీవనానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. తొలి శాంతిదినోత్సవాన్ని 1982 సెప్టెంబర్‌నెల 21 వ తేదిన నిర్వహించడం జరిగిందని చెప్పారు. సర్వత్రా శాంతియుత భావాలను బలోపేతం చేయడానికి ప్రపంచశాంతి దినం రోజున ఆయా రంగాలలో కృషి చేసిన వారికి నోబల్ బహుమతిని ఇవ్వడం జరిగిందని అన్నారు. పాఠశాలలో ముందుగా క్యాండిల్ వెలిగింది 2 నిమిషాలు మౌనం పాటించి అనంతరం గ్రామంలో అంతర్జాతీయ శాంతి దినోత్సవాన్ని ర్యాలీనినిర్వహించారు. ఉపాధ్యాయురాలు తుమ్మల కల్పన, విద్యార్దులు,యు వకులు,పాల్గొన్నారు.

## మేము సైతం చంద్రబాబుతో కార్యక్రమం చేపట్టిన టిడిపి వాణిజ్య విభాగం



**కావలి రూరల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ఆదేశాల మేరకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు సూచనల మేరకు టిడిపి వాణిజ్య విభాగం నేతలు మేము సైతం చంద్రబాబుతో కార్యక్రమంలో భాగంగా బుధవారం కావలి పట్టణంలోని వ్యాపార సముదాయాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి తటవర్తి వాసు, నియోజకవర్గ అధ్యక్షులు కోటా రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నాటి వెంకట సుబ్బారావు, జిల్లా అధికార ప్రతినిధి అన్నపూర్ణ శ్రీను, పోతుగంటి శ్రీకాంత్, చవల రామకృష్ణ, కటకం రాము, వెంకట్రావు, వాయిగండ్ల వెంకటేశ్వర్లు మా ట్లాడారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. చంద్రబాబు చేసిన తప్పెంటని నైపుణ్య శిక్షణా కేంద్రాలతో మన బిడ్డలకు ఉద్యోగాలు కల్పించడం నేరమా అన్నారు. తన కుటుంబం కన్నా ప్రజలే ముఖ్య మని పగలనక రాత్రనక కష్టపడటం తప్పా, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం పాపమా అన్నా రు. రాజకీయ కక్షతో చంద్రబాబుపై పెట్టిన కేసులపు ఖండిద్దాం, తప్పుడు కేసులపై గళమెత్తుదామన్నారు. సియం జగన్ కుట్రను ఎండగడుదాం, బాబుతో నేను అని చాటిచెబుదామని తెలిపారు.

## వాలింటర్లకు నియామక పత్రాలు అందజేత



**బుచ్చి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని కొత్తగా ఎంపికైన వాలింటర్లకు మండలపార్టీ అద్య క్షులు చెర్లో సతీష్‌రెడ్డి, ఎంపిడిఒ పెంచలశ్యామ్ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్బంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతు ప్రజలకు అందుబాటులో ఉంటు,ప్రభుత ్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేయాలని వారికి సూచించారు. ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డికి, కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి మంచి పేరు తీసుకొని రావాలని కోరారు.

## ఆయుష్మాన్‌భవ కార్యక్రమం ప్రారంభం



**వింజమూరు, సెప్టెంబర్21,ప్ర భాతవార్త:** వింజమూరులోని సా మాజిక ఆరోగ్యకేంద్రంలో గురు వారం ఆయుష్మాన్‌భవ కార్యక్ర మాన్ని నిర్వహించారు .ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఒ పద్మజలు హాజరయ్యారు. ఈసందర్భంగా డాక్టర్ ముష్వీర్, డాక్టర్ అన్వేష్‌లు మాట్లాడుతూ ఆయుష్మాన్‌భవ కార్యక్రమంలో భాగంగా వారానికి ఒకసారి ప్రత్యేక ఆరోగ్యసేవలు నిపుణులైన వైద్యులచే వైద్యసేవలు అందిస్తారన్నారు. గర్భిణీ, ప్రసవ సంబంధిత వ్యాధినిపుణులు, చిన్న పిల్లల వైద్యనిపుణులు , శస్త్రచికిత్స వైద్యనిపుణులు , చెవి, ముక్కు,గొ ంతు నిపుణులు , మానసిక ఆరోగ్య నిపుణుల ద్వారా ప్రజలకు అవసరమైన వైద్యసేవలు ఉచితంగా అందిస్తారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అమలు చేస్తున్న ఆయుష్మాన్‌భవ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ్మోహన్ రెడ్డి తన పరిపాలనలో వైద్య ఆరోగ్య శాఖకు పెద్దపీట వేసి అవసరమైన మందులు , వైద్యులను సమకూర్చడంతో పాటు విలేజ్‌క్లినిక్‌లను ఏర్పాటు చేసి ప్రజల సమీపంలోనే వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ శ్వేతాపిల్లా, హుసేన్‌నవాజ్, డాక్టర్ ముష్వీర్, డాక్టర్ సుమిత్రావర్ధిని పాల్గొన్నారు.

## తమిదపాడులో ఎయిడ్స్‌పై అవగాహనా సదస్సు



**వింజమూరు, సెప్టెంబర్21,ప్రభాతవార్త:** మండలంలోని కాటేపల్లి పంచాయతీ పరిధిలోని తమిదపాడులోని సచివాలయ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్‌ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ ఎయిడ్స్ పై అవగాహనా కార్యక్రమాన్ని చైల్డ్‌ఫండ్ డిపిపి షేక్ మున్నీసా అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్ వా ్యధిపట్ల అవగాహన కాలానుగుణంగా వ్యాపించే వ్యాధుల పట్ల ప్రజలకు ముందస్తు జాగ్రత్త చర్యల గురించి తెలపడం తమ సంస్థ ద్వారా నిర్వహిస్తున్నా మన్నారు. ప్రతి ఒక్కరూ సురక్షితమైన శృంగారం చేయాలన్నారు. ఇతర వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌విసియన్ అధ్యాపకునికి డాక్టరేట్ (పిహెచ్‌డి) ప్రధానం



**కొడవలూరు సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెంలోని శ్రీవెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఇసిఇ విభాగం నందు గురువారం అసోసియేటివ్ ప్రొఫసర్‌గా విధులు నిర్వహిస్తున్న సిద్ధంశెట్టి గిరీష్‌గాంధీ కె.యల్.ఇ.యఫ్ యూనివర్సిటీ (డీమ్డ్ టూబి యూనివర్సిటీ) విజయవాడ నుండి పిహెచ్‌డి పోందినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వి. అనిల్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అంతేకాక పోఫసర్ గిరీష్‌గాంధీ రాసిన " డిజైన్, సిములేషన్, మౌడలింగ్ అండ్ అనాలసిన్ ఆఫ్ వేరియస్ ఆర్‌ఎఫ్,ఎంఇఎంఎస్ స్విచేస్ ఫర్ 3-14జిహెచ్‌జెడ్ అప్లికేషన్స్" సిద్ధాంత వ్యాసానికి డాక్టరేట్ లభించినట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కె.యల్.ఇ.యఫ్ యూనివర్సిటీ ఇసిఇ విభాగంలోని ప్రొఫసర్ డాక్టర్ ఐ. గోవర్ధని పర్యవేక్షణలో ఈ సిద్ధాంత వ్యాసాన్ని ప్రొఫసర్ గిరీష్‌గాంధీసమర్పించారు అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రొఫసర్ గిరీష్‌గాంధీని కళాశాల చైర్మన్ డాక్టర్ పి. గుణశేఖర్ సత్కరించారు. వీరితోపాటు కళాశాల విభాగాధిపతులు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కాపువీధి వినాయకుని వద్ద అన్నదానం



**రాపూరు, సెప్టంబరు21ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని కాపువీధిలో వున్న వినాయక స్వామి విగ్రహం వద్ద గురువారం మద్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మద్యాహ్నం స్వామి విగ్రహం వద్ద ఉభయదాతలు వెలుగోటి శ్రీనివాసుల రెడ్డి,ప్రశాంతి దంపతులు పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలోస్వామి వారికి పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి ప్రత్యేక పూజాలు,ఉభయాలు నిర్వహించారు. పట్టణంలోని పలువురు స్వామి వారి మండపం వద్దకు చేరుకోని పూజలు నిర్వహించారు. శివాలయంలో వున్న గణేషుని విగ్రహం వద్ద భక్తులు పూజలు నిర్వహించారు. శివాలయంలో శుక్రవారం మద్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమంనిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం పలు రకాలైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## వైసిపి మండల వైసిపి కన్వీనర్‌కు ఆత్మీయ సన్మానం



**రాపూరు, సెప్టంబరు21ప్రభాతవార్త** రాపూరు మండల వైసిపి నూతన కన్వీనర్‌గా ప్రతిపాదింపబడిన సినియర్ వైసిపి నేత పాపకన్ను దయాకర్ రెడ్డికి గురువారం రాపూరు మండల పరిషత్ కార్యలయం ఆవరణలో పార్టీ నాయకులు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్బంగా తీన్ మార్ మేళాలు, భాణసంచాల కాల్పులతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. మండలంలోనిఅన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున వైసిపి నాయకులు,పాపకన్ను అభిమానులు హాజరై ఆయనకు శాలువాలు కప్పి,పూల మాలలు వేసి ఘన సత్కారం చేశారు. ఆర్టీసి నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు ఆయనకు ప్రత్యేకంగా సత్కారం నిర్వహించారు. ఈ సందర్బంగా పాపకన్ను దయాకర్ రెడ్డి మాట్లాడుతూ తన 40 సంవత్సరాల రాజకీయజీవితంలో తాను ఏ పదవీ ఆశించలేదని తెలిపారు. తనపై ఇంత ప్రేమ చూపుతున్న ఇంత మంది అభిమానులు వుండటమే తనకు పెద్ద పదవి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినియర్ వైసిపి నేతలు బత్తిన పట్టాభి రామి రెడ్డి, కయ్యూరు చెంచు రామి రెడ్డి, నల్లవడ్ల రమణా రెడ్డి, శ్రీకిరెడ్డి శశిదర్ రెడ్డి, వైస్ యంపీపీ పోలంరెడ్డి పెంచల రెడ్డి,పలు గ్రామాల సర్పంచ్‌లు,యంపీటీసిలు పెద్ద ఎత్తున వైసిపి నాయకులు హజరైనారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీలకు కరుణామయి విద్యార్ధి



**రాపూరు, సెప్టంబరు21ప్రభాతవార్త** జిల్లా స్థాయి క్రీడా పోటీలకు రాపూరు మండలంలోని గోనుపల్లి గ్రామంలో వున్న శ్రీ కరుణామయి విద్యాలయం విద్యార్ధి పి. చైతన్య ఎంపికైనారు. ఇటివల స్కూల్ గెమ్స్ పోటీలలో మండల స్థాయిలో గెలుపోంది. దక్కిలిలో జరిగిన నియోజకవర్గ స్థాయి పోటీలకు హాజరైన ఈ విద్యార్ధి అక్కడ జరిగిన హైజంప్‌లో తోలి స్థానం, లాంగ్ జంప్‌లో ద్వితియ స్థానం సాధించాడు. దీంతో ఈ నెల 28,29,30వ తేదిలలో నెల్లూరులో జరిగే జిల్ల స్థాయి పోటీలలో హైజంప్,లాంగ్ జంప్ పోటీలలో పాల్గోనేందుకు ఎంపికైనాడు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్ధి చైతన్యను పాఠశాల ప్రధానోపాద్యాయుడు టి. మస్తానయ్య ప్రత్యేకంగా అభినందించారు.

## పెనుబర్తిలో వైభవంగా వినాయకుని నిమజ్జనోత్సవం



**పెనుబర్తి(రాపూరు), సెప్టంబరు21ప్రభాతవార్త** మండలంలోని పెనుబర్తి గ్రామంలో గురువారం వినాయక నిమజ్జనోత్సవాలు వైభవంగా నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ముందుగా స్వామి వారిని ట్రాక్టర్‌పై వుంచి పలు రకాలైన పుష్పాలతోశోబాయమానంగా ఆలంకరించారు. అనంతరం ఉభయకర్తలు స్వామి వారికి పూజలు నిర్వహించారు. అనంతరంబాణసంచాల కాల్పులు,మంగళవాయిద్యాల మోతలు, డిజె సౌండ్స్ మద్య యువత ఉత్సాహంగా ఎగురుతూ ఒకరిపైఒకరు రంగలు చల్లుకుంటూ గణపతి బప్పా మోరియా అంటూ గణపతిని ప్రార్ధిస్తూ ఉరంతా ఉత్సాహంగా తిరిగారు. గ్రామంలో తమ ఇళ్లవద్దకు వచ్చిన గణనాదునికి గ్రామస్తులు టెంకాయిలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలోమండల వైసిపి యువజన నాయకుడు కె.లిలామోహన్ రెడ్డి,మాదమాల శ్రీనివాసుల రెడ్డి,మాదమాల శ్రీహరి రెడ్డి, వి. ఆనంద్ రెడ్డి,పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గోన్నారు

## చంద్రబాబు అరెస్ట్‌కు వ్యతిరేకంగా ఎస్.సి,ఎస్.టీ నేతల దీక్షలు



**రాపూరు, సెప్టంబరు21ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతియ ఆధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు వ్యతిరేకంగా రాపూరు మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఎస్,సీ, ఎస్.టీ నాయకులు గురువారం రిలే దీక్షలునిర్వహించారు. వెంకటగిరి మాజీ ఏమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు, పార్టీ రాష్ట కార్యదర్శి గంగోడు నాగేశ్వర రావునివాసంలో వెంకటగిరిలో ఈ దీక్షలను నిర్వహించారు. రాజకీయ కక్షతో అక్రమంగా అరెస్ట్ చేసిన నారా చంద్రబాబునాయుడును వెంటనే విడుదల చేయాలనీ ఈ సందర్బంగా వారు డిమాండ్ చేశారు. 14 సంవత్సరాల పాటు రాష్టానికి ముఖ్యమంత్రిగా పనిచేసి రాష్టాన్ని అనేక విదాల అభివృద్ధి చేసిన చంద్రబాబును కేవలం రాజకీయ కక్షతోనే అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారని వారు తెలిపారు. రాష్టంలోని ప్రజలు రాష్టంలో జరుగుతున్న ఆరాచక పాలననుగమనిస్తున్నారని వచ్చే సార్వత్రిక ఎన్నికలలో ఓటు ద్వారా అధికార పార్టీకి తగిన బుద్ధి చేపుతారని వారు తెలిపారు. ఈ దీక్షలలో రాష్ట ఎస్‌సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పచ్చిగళ్ల రత్నం,తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు నరసింహయాదవ్, రాష్ట కార్యదర్శి,వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకుడు జన్ని రమణయ్య, బత్తల సాయి కుమార్, నియోజకవర్గంలోని ఎస్,సీ, ఎస్.టీ నాయకులు పాల్గోన్నారు.

## 22,23 తేదిలలో ఎస్‌జిఎఫ్ నియోజకవర్గ స్థాయి పోటీలు

**బుచ్చి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం డిఎల్‌ఎన్‌ఆర్ హైస్కూల్‌లో ఈనెల 22,23 తేదిలలో నియోజకవర్గస్థాయి ఎస్‌జిఎఫ్ అండర్ 14/17 బాలబాలిక కబడ్డీ కో,కో వాలిబాల్, త్రోబాల్, టెన్నీకాయిట్, బ్యాడ్మింటన్,బాల్ బ్యాడ్మింటన్,యోగా, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు కోవూరు నియోజకవర్గ స్థాయిన ఎస్‌జిఎఫ్ ఇన్‌చార్జి ఎం మధుసూదన్,ఎస్.శ్రీనివాసులు, బీమతాటి వెంకటరమణయ్య తెలిపారు. అన్ని మండలాలలోని ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడాలందరు సుమారు 6 వందల మంది ఈక్రీడాలలో పాల్గోంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్రీడల్లో నైపుణ్యం కనబరచిన క్రీడాకారులను ఎంపిచేసి జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ పోటీలకు పంపడం జరుగుతుంని చెప్పారు.

## గణేష్ మండపాల వద్ద అన్నదానాలు

**బిట్రగుంట,సెప్టెంబరు 21 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని బోగోలు, విశ్వనాధరావుపుట మేజర్ పంచాయతీలతో పాటు పలు గ్రామాలలో నెలకొల్పిన వినాయక మండపాల వద్ద గురువారం విరివిగా అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. బోగోలులోని స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో వినాయక చవితిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన మండపం వద్ద ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ ఆనందసాగర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో ఉట్టి కొట్టేందుకు పోటీలు పడ్డారు. కాగా 5వ రోజైన శుక్రవార ం మండలంలోని అన్ని గ్రామాలలో నెలకొల్పబడిన గణేష్ ప్రతిమలు నిమజ్జనానికి రానుండటంతో ఎలాంటి అవాంతరాలు జరగకుండా భద్రతాపరంగా పటిష్టమైన చర్యలు తీసుకున్నట్లు బిట్రగుంట ఎస్ఐ శేఖర్‌బాబు తెలిపారు. మండలంలోని తాటిచెట్లపాళెం సముద్ర తీరాన నిమజ్జనం చేస్తుండటం తెలిసిందే.

## రైతు సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వంలో పెద్ద పీట



**కోవూరు, సెప్టెంబరు 21 ప్రభాతవార్త** :గత తెలుగుదేశం ప్రభుత్వంలో రైతుల సంక్షేమంపై అప్పటి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపీట వేయడమే కాకుండా వారి సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవే శపెట్టడం జరిగిందని జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి సీహెచ్ కృష్ణచైతన్య తెలిపారు. కోవూరులోని ఆర్అండ్‌బీ అతిథి గృహ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి దినేష్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారం 9వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చంద్ర బాబుపై కుట్రలు చేసి కేసులు పెట్టినా అవి ఏమీ కావని, చంద్రబాబు తప్పనిసరిగా జైలు నుంచి తిరిగి వ స్తారని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తుందని ప్రజానీకం ఇప్పటికే ఈ విష యంలో పూర్తిగా అవగాహన చేసుకున్నారని రానున్న ఎన్నికల్లో వైసీపీని తమిరికొట్టడం ఖాయమని పేర్కొ న్నారు. కేవలం ప్రజల్లో తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ముఖ్యమంత్రి స్కిల్ డెవల ప్‌మెంట్ కేసులో చంద్రబాబును అక్రమంగా ఇరికించారన్నారు. రైతుల నేత శివారెడ్డి, లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, చక్కా మదన్, కె. వెంకటరమణారెడ్డి, రాజా, మసూద్, మల్లికార్జున, ఫిరోజ్, చెర్లోపాలెం మాజీ సర్పంచ్ మల్లికార్జున, సుబ్బానాయుడు, అమరేంద్రరెడ్డి, తదితరులు ఉన్నారు.

## పంటకోత ప్రయోగాల వలన అనేక ఉపయోగాలు

**కోవూరు, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** పంటకోత ప్రయోగాలు చేయడం వలన మండలం సరాసరి ఈ సీజన్‌కు ఎంతమేర దిగుబడి వస్తుందో అంచనా వేసేందుకు వీలు కలుగుతుందని మండల వ్యవసాయా ధికారిణి ఇందిరావతి తెలిపారు. కోవూరు మండలం చెర్లోపాలెం గ్రామంలో గురు వా రం పంటకోత ప్రయోగాలను నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సీజన్‌కు సంబంధించి ఈ విధమైన ప్ర



యోగాలు చేపడం వలన మండలం మొత్తం ఎంతమేర పంట దిగుబడి వస్తుంది అనే విషయాలను ప్రభుత్వానికి పంపేందుకు వీలుకలుగుతుందన్నారు. తద్వారా మండలంలో సరాసరి దిగుబడి లెక్క కట్టేందుకు వీలు కలుగుతుందన్నారు. వ్యవసాయ సహాయకులు మాధవి, చైతన్య, రైతులు ఉన్నారు.

## ఈ నెల 25న జగనన్న ఆరోగ్య సురక్ష మోడల్ శిబిరం



**కోవూరు, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీలో ఈ నెల 25వ తేదిన జగనన్న ఆరోగ్య సురక్ష మోడల్ పైలెట్ ప్రాజెక్టు శిబిరాన్ని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నిర్వ హించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. ఈ మేరకు గురువారం పంచాయతీ కార్యా లయంలో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు , ఆరోగ్య సిబ్బందితో ప్రత్యేక సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే తొలిసారిగా ఈ పైలెట్ ప్రాజెక్టును పడుగు పాడు పంచాయితీలో ఏర్పాటు చేసేందుకు కావల్సిన వసతులు, తదితర విషయాలపై చర్చించడం జరిగింద న్నారు. ప్రస్తుతం పడుగుపాడు పంచాయతీలో ఈ జగనన్న ఆరోగ్య సురక్షకు సంబంధించి సర్వే కార్యక్రమం కూడా వేగంగా జరుగుతుందన్నారు. మొత్తం ఈ శిబిరంలో నలుగురు స్పెషలిస్ట్ డాక్టర్లుతో పాటు బీపీ, షుగర్, రక్త పరీక్షలు ల్యాబ్ ద్వారా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇటువంటి మంచి అవకాశాన్ని ప్రజలు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా శిబిరం ఏర్పాట్లపై వైద్యులతో సమీక్షించారు. ఈ సమీక్షలో వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్, డాక్టర్ రవిబాబు, సీహెచ్ నరసమ్మ, ఎంపీహెచ్‌వో ఇలియాజ్, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## పచ్చిరొట్ట విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి పచ్చిరొట్ట విత్తనాలు 780 క్వింటాళ్లు వచ్చి ఉన్నాయని, వీటిని ఆయా మం డలాల రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సహా య వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో గురువారం ఆమె మాట్లాడుతూ మండలంలో ఈ క్రాప్ నమోదు 43390 ఎకరాలు వరి, ఇతర పంటలు వేయ డం జరిగిందని, దీనికి సంబంధించి నమోదు కార్యక్రమం నూ రుశాతం పూర్తయిందన్నారు. అదేవిధంగా పీఎం కిసాన్ ఈకేవైసీకి సంబంధించి నమోదుకు ప్రభుత్వం ఈ నెల 30వ తేది వరకు గడువు పొడిగించడం జరిగిందని, దీనిని రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించు కోవా లన్నారు. మొత్తం సబ్‌డివిజన్‌లో 14965 మంది రైతులకు గానూ.. 14604 మంది రైతులకు పీఎం కిసాన్ ఈకేవైసీ నమోదు చేయడం జరిగిందని ఇంకా 341 మంది రైతులు పీఎం కిసాన్ ఈకేవైసీని నమోదు చేసుకోవాల్సి ఉందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలన్నారు.

## చిన్నారుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి



**పడుగుపాడు( కోవూరు) సెప్టెంబరు 21 ప్రభాతవార్త** :అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యను అభ్యసిస్తున్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ పట్ల అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ రవిబాబు అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రంలో విద్యన భ్యసిస్తున్న ప్రతి చిన్నారి యొక్క వయస్సు, ఎత్తు, బరువు తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేయాల న్నారు. ఈ చిన్నారుల ఆరోగ్యంపై ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు క్రమం తప్పకుండా మందులు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన రోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా అన్నదానం కార్యక్రమాలు



**కోవూరు, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో వినాయకచవితి పర్వదినం సందర్భం గా పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల ప్రాంతాల వద్ద భారీస్థాయిలో అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక టీఎన్‌సీ కళాశాల సెంటర్ వద్ద, పంచాయతీ వద్ద, పెద్ద పడుగుపాడు, శాంతినగర్ ప్రాంతాల్లో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక టీఎన్‌సీ కళాశాల యూత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమాలను నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్షర చైతన్యం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




**కోవూరు, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో ఈ నెల 24వ తేది ఆదివారం వయోజనులకు నిర్వహిస్తున్న అక్షర చైతన్యం పరీక్షలను పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా సీఆర్‌పీలు, సచి వాలయ ఉద్యోగులు ప్రత్యేక చొరవ తీసుకో వాలని ఎంఈవో రహీమ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం అక్షర చైతన్యం కార్యక్రమంపై ప్రత్యేక సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 884 మంది వయోజనులను గుర్తించడం జరిగిందన్నారు. మొ త్తం వీరికి 17 పరీక్షా కేంద్రాల్లో ఆదివారం పరీక్షలు నిర్వహిచడం జరుగు తుందన్నారు. ఉదయం 10 గంటల నుంచి 4 గంటల వరకు ఈ పరీక్షా కేంద్రాలు ఉంటాయన్నారు. గుర్తిం చిన వయోజనులందరినీ ఈ పరీక్షకు హాజరయ్యేలా సంబంధిత గ్రామాల్లోని సీఆర్‌పీలు, సచివాలయ ఉద్యో గులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సమీక్షలో ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, తదితరులు పలు సూచనలు చేశారు.

## ఆదాయం జేబుల్లోకి అప్పులు ప్రజలకి



**నెల్లూరు సెప్టెంబర్ 21, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రవ్యాప్తంగా ఇసుక, మద్యంలపై వస్తున్న ఆదాయాన్ని వైస పీ నేతల జేబుల్లో నింపుకుంటూ, అప్పులను మాత్రం రాష్ట్ర ప్రజల నెత్తిపై మోపుతున్నారని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధ ర్‌రెడ్డిలు దుయ్యబట్టారు. గురువారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో 9వరోజు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు రైతులతో నిరసన దీక్షా కార్యక్రమాన్ని కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డిలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేసినప్పటి నుండి రాష్ట్రంలో ప్రతి ఒక్కరు చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ రోడ్లమీదకు వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, పి ప్రదీప్, ఇందుపూరు శ్రీనివాసులు, సారంగం గున్నయ్య, మలినేని వెంకయ్య, ఎం వేణునా యుడు, మొహిద్దీన్, అల్లాబక్షు, నేరెళ్ళ నారాయణ, ఏడుకొండలు, కనపర్తి గంగాధర్, ఊరందూరు సురేంద్ర బాబు, నెల్లూరు మురళినాయుడు, పి గోపాలయ్య, దయాకర్‌రెడ్డి, ఏ నరసయ్య, ఏ వెంకటేశ్వర్లు, హరి యాదవ్, రామచంద్రారెడ్డి, ఉప్పు కృష్ణ, సండి మురళి, ఆర్ బాబు, ఏ సుధాకర్‌గౌడ్, వెంకటరత్నం, టి బాబు, హాజరత్తయ్య, సురేష్‌బాబు, శీనయ్య, బాలకృష్ణ, పెంచలయ్య, శివకుమార్, సుధీర్, రఘు రామ య్య, అహ్మద్‌బాషా, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టు కరప్రతాల పంపిణి



**నెల్లూరు సెప్టెంబర్ 21, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నా యుడు అక్రమంగా ఎలా అరెస్టు చేశారో దానికి సంబంధించిన వివరాలను తెలిపే కరపత్రాలను టీడీపీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు గురువారం 47వ డివిజనులో ఇంటింటికి తిరుగుతూ బాబుతో నేను సైతం అంటూ పంపిణీ చేస్తూ వివరించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే చంద్రబాబుని అరెస్టు చేయడం జరిగిందన్నారు. తప్పుడు కేసులను బనాయిస్తున్న ప్రభుత్వంపై పోరాటాలకి దిగాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు ముక్త కంఠంతో చంద్రబాబు ఎ తప్పు చేయరని అందరు అభిప్రాయపడుతున్నారన్నారు. జైలులో బాబుని రిమాండ్ పేరుతో బంధించి జగన్ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నాడన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు సీఎం కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ధర్మవరం గణేష్‌కుమార్, అబ్దుల్‌రెహమాన్, ఏ చంద్ర, సిద్ధకళా చారి, కేసీ సుధా, ఏ శ్రీనివాసులు, మునిక్రిష్ణ, కంచి కృష్ణ, ఎస్ఎం నాగార్జున, మునికుమార్, దక్షిణామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ సందీప్‌ను విధుల నుంచి తొలగించి కఠినంగా శిక్షించాలి

**కావలి రూరల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త** వాలంటీర్ వ్యవస్థకే మచ్చతెచ్చిన దగదర్తి మండలం దామవరం దళితవాడకు చెందిన వాలంటీర్ కుక్కుమల్లి సందీప్‌ను విధుల నుండి తొలగించి కఠినంగా శిక్షించాలని హ్యూ మన్ రైట్స్ ప్రొటక్షన్ కమిటీ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు రెవ.డాక్టర్ మైనంపాటి యేసురత్నం, బాధితులు గురువారం కావలి ఆర్డీవో కార్యాలయ డిఎవోకు వినతి పత్రం అందజేశారు. అనంతరం యేసురత్నం మా ట్లాడుతూ దగదర్తి మండలం దామవరం దళితవాడకు చెందిన వాలంటీర్ కుక్కుమల్లి సందీప్ అదే గ్రామా నికి చెందిన దర్శిగుంట మల్లికార్జున భార్య దయామణికి మాయమాటలు చెప్పి ఆమెతో అక్రమ సంబంధం పెట్టుకొని 9వ తరగతి చదువుతున్న ఆమె చిన్న కుమార్తె అక్షయను వారి తల్లి దయామణి ద్వారానే కిడ్నాప్ చేయించి మల్లికార్జున కుటుంబానికి సందీప్ తీవ్ర అన్యాయం చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయాన్ని కావలి డిఎస్పీకి, సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగిందని తెలిపారు. పోలీసు వారు ఫిర్యాదును స్వీకరించి విచారించి బాధితులకు అండగా వుండి సందీప్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్శిగుంట దయామణి మీద కూడా కేసు నమోదు చేసి రిమాండ్‌కు కూడా తరలించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కావలి డిఎస్పీ, కావలి రూరల్ సిఐ, దగదర్తి ఎస్ఐ, పోలీస్ సిబ్బందికి బాధితుల తరపున కృతజ్ఞతలు తెలి యజేశారు. మైనర్ బాలిక అయిన దర్శిగుంట అక్షయను ప్రభుత్వం తరపున ఆ విద్యార్థి భవిష్యత్‌కు సహా యం చేయాలని సంబంధిత అధికారులను ఆదుకోవాలని కోరారు.కుక్కుమల్లి సందీప్‌ను వాలంటీర్ విధుల నుండి తక్షణమే తొలగించి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు దర్శిగుంట మల్లి కార్జున, అక్షయ, ఎస్.కె.జాన్సన్, సుధాకర్,ఎస్ఐఎస్ఎఫ్ కోఆర్డినేటర్ షేక్ షాన్‌వాజ్, సుమన్, బాధిత కు టుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అంతర్గత విభేదాలతో ఓవర్గం డుమ్మా



**జలదంకి, సెప్టంబర్21,ప్రభాతవార్తఃజలదంకి** వైకాపాలో నేతలమధ్య విభేదాలు మరోసారి బయటప డ్డాయి.గురువారం నియోజకవర్గ సమన్వయకర్త రాజగోపాల్‌రెడ్డి జలదంకికి విచ్చేసిన సందర్భంగ ఓవర్గం డుమ్మాకొట్టడం చర్చనియాంశమైంది.అంతర్గత విభేదాలవల్ల మండలంలో నేతలు రెండువర్గాలుగ విడిపోయి వున్నారు.ఓవర్గంవారు మరోవర్గంపై ఇటీవల రాజగోపాలరెడ్డికి ఫిర్యాదులు కూడా చేసుకొని వార్తల కెక్కారు.ఈనేపద్యంలో శంకుస్థాపన కార్యక్రమం తలపెట్టడం దానికి ఓవర్గం ముఖంచేటేయడం పార్టీలో హాట్‌టాపిక్‌గ మారింది.కనీసం కార్యకర్తలుకూడా పట్టుమని పదిమందికూడా లేకపోవడం పార్టీ డొల్లతం బయటపిడినట్లయింది.బయటి గ్రామాల కార్యకర్తల సంగతిపక్కనపెడితే పార్టీకి కంచుకోటైన జలదంకిలోని పార్టీశ్రేణులు ఉత్సాహంచూపకపోవడం లుకలుకలు ఏస్థాయిలో వున్నాయోనని ఆపార్టీనేతలే కొందరు వ్యాఖ్యానించడం గమనార్హం,వచ్చిన కొద్దిమంది నేతలుకూడా ఆకాస్త సమయంలోనే రాజగోపాలరెడ్డికి పిర్యాదలు చేస్తూ కనిపించడం కొసమెరుపని అందరు గుసగుసలాడుకోవడం కనిపించింది.

## వెంకటేశ్వర్లనాయుడు వర్ధంతికి రోగులకు అన్నదానం, రొట్టెలు, పండ్లు పంపిణీ



**కావలి రూరల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త** కావలి వైకుంఠపురంకు చెందిన స్వర్గీయ మంచాల వెంకటేశ్వర్లనాయుడు తృతీయ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు కావలి 31వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మంచాల ప్రసాద్‌నాయుడు ఆధ్వర్యంలో గురువారం కావలి ఏరియా వైద్యశాలలో జనసేన పార్టీ నాయకులు సిద్దు నిర్వహిస్తున్న అన్నంబండి ద్వారా అన్నదానం చేశారు. అనంతరం వైద్యశాలలోని రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంచాల ప్రసాద్‌నాయుడు మాట్లాడుతూ మా తండ్రి మంచాల వెంకటేశ్వర్లునాయుడు తృతీయ వర్ధంతి సందర్భంగా రోగులకు అన్నదానం చేసి రొట్టెలు, పండ్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా వుందన్నారు. గత మూడు సంవత్సరాల నుండి పేద ప్రజలకు పలు రకాల సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. రానున్న రోజులలో కూడా పేద ప్రజలకు తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. రోగులు మంచాల ప్రసాద్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చల్లా వెంకటేశ్వర్లు, వర్ధినేని భాస్కర్, నల్లమోతు శ్రీనివాసులు, అంబటి కిషోర్, గొట్టిపాటి అశోక్, మంచాల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గర్భవతులు,బాలింతలు ఎక్కువ పోషకాహారం తీసుకోవాలి




**బుచ్చి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని బుచ్చి సెక్టార్ పరిదిలోని వవ్వేరు జిసి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వి.శకుంతల ఆధ్వ ర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె తల్లులకు,గర్భవతులకు పలుసూచనలు ఇచ్చారు. ప్రతిరోజు మనం తినే ఆహారంలో పిండిపదార్దాలు,మాంసకృతులు, కొవ్వులు,నీరు,విటమిన్లు, ఖనిజ లవణాలు ఉండే లా చూసుకోవాలని వంట ఏలా చేసుకోవాలని అనే విధానం గురించి కూడా ఆమె వివరించారు.తక్కువ ఖర్చు తో ఎక్కువ పోషకాలు ఉండే ఆహారం కూరగాయలు వాడాలని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ఇచ్చే వైఎ స్‌ఆర్ సంపూర్ణ పోషణ కిట్లు లబ్దిదారులకు అందజేశారు. రక్తహీనతకు గురికాకుండా ఉండాలంటే పోషకా హారం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. గర్భవతులు ఎక్కువ పోషకాహారం తీసుకోవాలని చెప్పారు. బిడ్డకు పాలుఏ ఇచ్చే బాలింత కూడా ఎక్కువ పోషకాహారం తీసుకోవాలని చెప్పారు. ఈకార్యక్రమంలో ఆశా,అంగన్‌వాడీ కార్యకర్తలు,మదర్స్,మహిళా పోలీస్, పాల్గొనడం జరిగింది.

## అంబరాన్నంటిన కృష్ణ బలిజ గణేష్ యూత్ సంబరాలు

**కావలి రూరల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త** కావలి పట్టణం శాంతినగర్‌లో కృష్ణ బలిజ గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాలు అంబరాన్నంటాయి. గణేష్ మండపం, పరిసర ప్రాం తాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. వినాయకుడికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తున్నారు. బుధవారం 4వ రోజు సందర్భంగా భక్తులకు భారీ అన్నదానం నిర్వహిం చారు. ఈ అన్నదాన కార్యక్రమంలో కావలి మాజీ ఎయంసి ఛైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి జిల్లా అది కార ప్రతినిధి ఏగూరు చంద్రశేఖర్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు. వినాయక చవితి ఉత్సవాలు భారీ స్థాయిలో నిర్వహిస్తున్న కృష్ణ బలిజ యూత్‌ను పలువురు అభినందించారు. కృష్ణ బలిజ యూత్ కమిటీ సభ్యులు వై.ఉదయ్, సి.హెచ్.ప్రవీణ్, బి.అనిల్, వి.సాయి, వై.సత్య, ఎస్.మల్లి, వై.ఆదిత్యరామ్, చిన్ను, కృష్ణ బలిజ సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు సి.హెచ్.పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సొసైటి కార్యాలయ భవననిర్మాణానికి శంకుస్తాపన



**జలదంకి,సెప్టంబర్21,ప్రభా తవార్తః**ఉదయగిరి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త మేకపాటి రా జగో పాల్‌రెడ్డి జలదంకి సొసైటి కా ర్యాలయ భవననిర్మాణానకి శంకు స్తాపన చేశారు.గత కార్యాలయం కాలంచెల్లి శిదిలదశకు చేరడంతో నూ తన భవనానికి 45లక్షలు మంజూర య్యాయి. స్తానిక జిల్లాపరిషత్ ఉన్న తపాఠశాల సమీపంలో వున్న స్తలం లో నిర్మాణానికి గురువారం ముహూర్తం నిర్ణయించా రు. కార్యక్రమానికి రాజగో పా ల్‌రెడ్డి విచ్చేశాడు.ఆయనకు సొసైటి ప్రసిడెంట్ కేతిరెడ్డి రవిరెడ్డి,డైరెక్టర్లు ఇస్కా మద న్‌మోహన్‌రెడ్డి,గొట్టిపాటి ప్రసాద్‌నాయుడు తదితరులు స్వాగతం పలికారు.తనచేతులమీదుగ రాజగో పా ల్‌రెడ్డి శంకుస్తాపన గావిం చారు.ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పాలవల్లి మాలకొం డారెడ్డి ,జట్ .పి.టి.సి సభ్యురాలు మేదర మెట్ల శివలీలమ్మ,తిమ్మసముద్రం సర్పంచ్ రావి ప్రసాద్‌నాయు ు,పార్టీనేతలు కోర్సిపాటిరామిరెడ్డి,ఎస్.వి శేషారెడ్డి,.దేవరపల్లి మధుసూదన్‌రెడ్డి,వాసిపల్లి పద్మనాభరెడి ్డ,గుర్రం ధనుష్,గుమ్మిడి రమేష్,యనమల ప్రసాద్,పరసు మాల్యాద్రి,హరిబాబురెడ్డి,వేములపాడు సర్పంచ్ బి.వి కృష్ణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనాలకి సర్వం సిద్ధం



నెల్లూరు సెప్టెంబర్ 21, ప్రభాతవార్త-విద్య వినాయకచవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా 23న శోభాయాత్ర నిమజ్జనోత్సవాలకు సర్వం సిద్ధం చేసినట్లు వినాయకచవితి ఉత్సవ సమితి నాయకులు పేర్కొన్నారు. గురువారం నగరంలోని టీవీఎస్ కళ్యాణ సదన్‌లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ అధ్యక్షుడు పిట్టి సత్యనాగేశ్వరరావు మాట్లాడుతూ వినాయకచవితి ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ముగింపు కోసం జిల్లా యంత్రాంగం యుద్ధప్రాతిపదికన నిమజ్జన ఏర్పాట్లు పూర్తి చేశారన్నారు. గణేష్ శోభాయాత్రకు పలు స్వాగత కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యవర్గ అధ్యక్షుడు వేలూరు మహేష్ మాట్లాడుతూ నగరంలోని పెన్నానది వద్ద ఒక ఘాట్‌ను నెల్లూరు చెరువు ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద గణేష్‌ఘాట్ అభివృద్ధిని పూర్తిస్థాయిలో చేశామన్నారు. ప్రధాన కార్యదర్శి పి సురేంద్రరెడ్డి మాట్లాడుతూ 23వ తేదీ సాయంత్రం స్వర్ణలింగేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక బంకమట్టి మహాగణేషునికి మహిళా బృందాల చేత హారతులుతో మంగళవాయిద్యాలు, కోలాటాలు, భజన బృందాలు మద్య స్వామి వారిని శోభాయాత్రగా ఇరుకళపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద ఉన్న గణేష్ ఘాట్ చేరుకుని పూజా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ఏపీ భువనేశ్వరీ పీఠాధిపతులు కమలానంద భారతిస్వామి వారు ఆశీస్సులు అందచేస్తారన్నారు. ఈ సమావేశంలో ఏవిఆర్ మోహన్‌రావు, మల్లికార్జునరెడ్డి, హర్షవర్ధన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చిలో అర్బన్ మార్కెట్ ఏర్పాటు అభినందనీయం - నగర చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ



**బుచ్చి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ కార్యాలయంలో మెప్మా అర్బన్ మార్కెట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని నగర చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ అన్నారు. బుచ్చిరెడ్డి పాళెంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభించిన సందర్బంగా ఆమె మాట్లాడుతు 20 వార్డలకుగాను మొత్తం పొదుపు గ్రూప్‌లు 630, ఎస్ఎల్ఎఫ్ 11 ,ఆర్పి ఎస్,10 ,జగనన్న అర్బన్ మార్కెట్ నూతనంగా ఏర్పాటు చేయడం పొదుపు మహిళలను ప్రోత్స హించడమేనని అన్నారు. ఈకార్యక్రమం ద్వారా ప్రతి మహిళ తీసుకున్న రుణాన్ని సద్వినియోగం చేస్తు ఆర్ధికంగా ఎదగడం చాలా సంతోషించదగ్గ విషయమని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో పొదుపు మహిళలు సున్నా వడ్డీ,ఆసరా, జగనన్న తోడు, తదితర పథకాల ద్వారా ఆర్ధిక అభివృద్ధిని సాదించాలని ఆమె కోరారు. ఈ సందర్బంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి,కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి, ఎపిఎం లలితా, సిఒ నర్మద, సిఎంఎం హర్షిత, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## జువ్వలదిన్నె షిపింగ్ హార్బర్ నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలి

**బిట్రగుంట,సెప్టెంబరు 21 ప్రభాతవార్త** బోగోలు మండలం జువ్వలదిన్నె షిపింగ్ హార్బర్ నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. శాసనసభలో గురువారం నియోజకవర్గ సమస్యల్ని అసెంబ్లీ దృష్టికి తెస్తూ అందులో జువ్వలదిన్నె షిపింగ్ హార్బర్ పనులు 90 శాతం పూర్తయ్యాయని మిగిలిన పది శాతం పనులను సంబంధిత కాంట్రాక్టర్ నిలిపివేశారన్నారు. మత్స్యకారుల జీవనోపాధికి సంబంధించిన ఈ హార్బర్ పనులను వెంటనే పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే దీన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాలన్నది తన సంకల్పమని తెలిపారు.

## జి.వి.ఆర్ జ్ఞాపకార్ధం పెద్ద ఎత్తున అన్నదానం



**బుచ్చి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని చాముండేశ్వరీ అమ్మవారి సన్నిధి వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద యువకు గుంటూరు వెంకట్రావ్ జ్ఞాపకార్ధం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జివిఆర్ సతీమణి గుంటూరు మల్లేశ్వరీ,గుంటూరు రేవంత్, ఈకార్య క్రమాన్ని నిర్వహకులుగా వ్యవహారించారు. పెద్దఎత్తున భక్తులు అన్నదానంలో పాల్గొని బోజనం చేశారు. ఆలయ అర్చకులు ఉభయకర్తల గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమాలను మదిరి శ్రీనివాసులు, గుంటూరు వెంకటేశ్వర్లు,జొన్నవాడ దేవస్దానం ట్రస్టు బోర్డు మెంబర్ గుంటూరు కామేశ్వరీ పర్యవేక్షించారు.

## నారాయణలో అల్జీమర్‌పై అవగాహన సదస్సు




**నెల్లూరు సెప్టెంబర్ 21, ప్రభాతవార్త-వైద్యం** ప్రపంచ అల్జీమర్స్ డే ని పురస్కరించుకుని నారాయణ మెడికల్ కళాశాలలో గురువారం అవగాహన సదస్సు ని నిర్వహించారు. ఈ సందర్భంగా అల్జీమర్స్ వ్యాధిపై అవగాహనకు సంబంధించిన పలు రకాల గోడపత్రికలను న్యూరాలజీ వైద్యుడు ఎన్ఎస్ సంపత్‌కుమార్, వైద్యురాలు అనూష, సైక్రియాటిస్ట్ వైద్యుడు ఇ ఆనంద్‌రెడ్డిలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ ఆసుపత్రి న్యూరాలజీ విభాగాధిపతి సంపత్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఏడాది సెప్టెంబర్ 21ని ప్రపంచ అల్జీమర్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని, ఈ ఏడాది థీమ్ నెవర్ టూ ఎర్లీ, నెవర్ టూ లేట్ అనగా లక్షణాలను తొందరగా గుర్తించి దాని ప్రభావాన్ని వారికి వివరించి చెప్పడం రోగికి తన పరిస్థితి గురించి అర్ధం అవుతుందని, దీంతో వారిలో మానసిక స్థైర్యాన్ని నింపుతూ అండగా నిలవాలని తెలిపారు. మానసిక వ్యాధుల విభాగాధిపతి ఆనంద్‌రెడ్డి మాట్లాడుతూ మతిమరుపు సమస్య వచ్చినా చాలామంది వృద్ధుల్లో చాలా రకాల మానసిక వ్యాధుల లక్షణాలు కూడా ఉంటాయని వాటిని తేలికగా తీసుకోకుండా త్వరగా గుర్తించి వైద్యం తీసుకుంటే మెరుగైన జీవనాన్ని పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ పి శ్రీనివాసులురెడ్డి, ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి హరిప్రసాద్‌రెడ్డి, ఏజిఎం ఏసీ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగమే ముద్దు రాజారెడ్డి రాజ్యాంగం వద్దు

**నెల్లూరు సెప్టెంబర్ 21, ప్రభాతవార్త-వైద్యం** దేశవ్యాప్తంగా అమలు అవుతున్న అణగారిన వర్గాల వారి అభ్యున్నతి కోసం అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే మాకు ముద్దని, జగన్‌మోహన్‌రెడ్డి తాత అయిన రాజారెడ్డి చేసిన హింసాత్మక రాజ్యాంగం మాకు వద్దని కేంద్ర మాజీమంత్రి పనబాక లక్ష్మి, తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు పేర్కొన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ నాయకులు చేస్తున్న 9వరోజు రిలే నిరాహార దీక్షలో పనబాక లక్ష్మి, నారాయణలు పాల్గొని మాట్లాడుతూ జగన్ నియంతపాలనతో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో జగన్ నియంతపాలనను సాగిస్తున్నాడని, దానిని నియంత్రించాలంటే స్వచ్ఛంధంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీకి వస్తున్న ఆదరణ చూసే చంద్రబాబునాయడుని కావాలనే జగన్ అరెస్టు చేయించారని వారు ఆరోపించారు. అసెంబ్లీలో సమావేశాల్లో అంబటి రాంబాబు ఓవర్ యాక్షన్ చేస్తూ బాలకృష్ణని ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నాడని, అంబటి మరోసారి బాలకృష్ణ జోలికి ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. అనంతరం దీక్షలోని నేతలకు వారు కూల్‌డ్రింక్స్ ఇచ్చి దీక్షను విరమింపచేశారు. ఈ దీక్షలో నాయకులు రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, ధర్మవరం సుబ్బారావు, ముప్పాళ్ళ విజేతరెడ్డి, తాళ్లపాక అనూరాధ, జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, అంచూరి శ్రీనివాసులునాయుడు, కప్పిర రేవతి, కమ్మ కళ్యాణి, మొయినుద్దీన్, పొత్తూరి శైలజ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఏడు మంది అరెస్ట్

**కావలి రూరల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం మాతినవారిపాళెం గ్రామంలోని పొలాలలో లోపల, బయట పేకాట ఆడుతున్న ఏడు మందిని కావలి రూరల్ ఎస్ఐ ఎస్.సుమన్ తన సిబ్బందితో గురువారం పట్టుకున్నారు.వారి వద్ద నుండి 4 వేల 200 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. కావలి రూరల్ మండలంలో ఎక్కడైనా పేకాట, గంజాయి వివరాలు తెలిస్తే కావలి రూరల్ ఎస్ఐ సుమన్‌కు తెలియజేయాలని కోరారు.

## అవినీతికి సహకరించిన ప్రతి ఒక్కరిపై ప్రైవేట్ కేసు వేస్తాం



**కావలి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త** అవినీతికి సహకరించిన ప్రతి ఒక్కరిపై ప్రైవేట్ కేసు వేస్తామని కావలి జనసేన పార్టీ నాయకులు సిద్దు హెచ్చరించారు. జనంలో జనసేన కార్యక్రమంలో భాగంగా బుధవారం సిద్దు ఆధ్వర్యంలో కావలి 13వ వార్డులో పర్యటించి పలు సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిద్దు మాట్లాడారు. కావలి అభివృద్ధి మండలి ఎక్కడ అని ప్రశ్నించారు. కావలి నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని అవినీతిలో మాత్రం నియోజకవర్గం రికార్డు అని తెలిపారు. కావలి పట్టణంలో శిలాఫలకాలకే పరిమితమైన వైకుంఠపురం బ్రిడ్జి, మినీ స్టేడియం, కావలి ట్రంకురోడ్డు విస్తరణ ఏమైందని ప్రశ్నించారు. పరిశీలనకే తుమ్మలపెంట రోడ్డు పరిమితమైందన్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా గ్రావెల్ తరలింపు యథేచ్ఛగా సాగుతుందన్నారు. 2019 ఎన్నికలలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి గెలవగానే ఏడు అంశాలతో కూడిన కావలి అభివృద్ధి మండలి(కెఎయం) కమిటీ వేసి దానికి చైర్మన్‌గా ఆయనే వున్నారన్నారు. హడావుడిగా క్యాలెండర్లు వేయించారన్నారు. కావలి నియోజకవర్గం మొత్తం ఫ్లెక్సీలు కూడా వేయించడం జరిగిందని తెలిపారు. ఏడు అంశాలతో కూడిన కెఎయం ఇప్పుడు ఏమైందని ఇప్పటి వరకు వీటిలో ఎన్ని పనులు ప్రారంభించారో తెలపాలని డిమాండ్ చేశారు. ఈ నాలుగు సంవత్సరాలలో కావలి నియోజకవర్గంలో జరిగింది అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, దళితుల దాడులు మాత్రమేనని తెలిపారు. కావలి రూరల్ మండల అధ్యక్షులు తిరుపతిస్వామి, బోగోలు మండల ప్రధాన కార్యదర్శి చంటి, విద్యార్థి నాయకులు విజయ్, యువజన నాయకులు నాయబ్, పుల్లయ్య, సన్ని, చిన్నా, సాయి, దగదర్తి మండల నాయకులు ఆనంద్, అల్లూరు మండల నాయకులు బ్రహ్మయ్య, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## షార్ట్‌సర్క్యూట్‌తో ఇంట్లో వస్తువులు దగ్ధం



**వింజమూరు,సెప్టెంబర్21,ప్రభాతవార్త:** వింజమూరు లోని బిసికాలనీలో భోజనపు హజరత్తయ్య నివాసంలోని పై అంతస్తులో బుధవారం రాత్రి విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇంట్లోని గృహోపకరణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. అర్ధ రాత్రి సమయంలో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. సుమారు ఒకటిన్నర లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం జరిగిందన్నారు. ప్రమాద సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడం పెద్ద ప్రమాదం తప్పిందన్నారు.

## అక్షర చైతన్యం2 పరీక్షల నిర్వహణలో భాగంగా ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం



**ఉలవపాడు,సెప్టెంబర్21,ప్రభాతవార్త** అక్షర చైతన్యం2 పరీక్షల నిర్వహణలో భాగంగా ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని అన్ని సచివాలయాల సిబ్బందితో జరిగిన సమావేశంలో ఎంపీడీవో ఎల్ చెంచమ్మ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది 24వ తేదీ జరిగే పరీక్షకు ఎగ్జామినర్లుగా ఉంటారని,పరీక్ష పేపర్లను మూల్యాంకనం చేసి డిజిటల్ అసిస్టెంట్లు ఆ మార్కులను గూగుల్ వర్క్ షీట్లో నమోదు చేయాలని తెలిపారు.మండల విద్యాశాఖ అధికారి ఎం.వి.వి ప్రసాద్‌రావు మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలు పాఠశాలల హెడ్మాస్టర్లు అభ్యర్థులుగా వ్యవహరిస్తారని ఈ పరీక్షలను ఎంఈఓలు,ఎంపీడీవోలు అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారులు పర్యవేక్షిస్తారని ఎంఈఓపివి రమణయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయాల ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్లు మహిళా పోలీసులు డిజిటల్ అసిస్టెంట్లు సిఆర్‌పిలు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్లకు సెంటర్ల నాయినల్ రోల్స్‌ను ప్రశ్న పత్రములను అందజేశారు.వాటిని జాగ్రత్తగా భద్రపరచాలని ఎంఈఓ తెలియజేశారు.

## గణనాధుడ్ని దర్శించుకున్న చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ



**బుచ్చి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని 11 వవార్డు కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ వార్డులో ఏర్పాటు చేసిన గణనాదుడ్ని నగర చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ దర్శించుకున్నారు. ఆమె గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆరోవవార్డు కౌన్సిలర్ రహమత్‌భాషా, ఏడోవవార్డు కౌన్సిలర్ షకిలాబేగం, డాక్టర్ అల్లాబక్ష, భక్తులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ స్థాయిలో క్రీడాకారుల ఎంపికలు



**వింజమూరు,సెప్టెంబర్21,ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గ స్థాయిలో వింజమూరులోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల క్రీడా ప్రాంగణంలో స్కూల్‌గేమ్స్ అథ్లెటిక్స్, లాంగ్‌జంప్, హైజంప్, డిస్క్‌త్రో, పరుగు పందెం ఎంపికలను అండర్-14, అండర్-17 ను గురువారం నిర్వహించారు. నియోజకవర్గ స్థాయి క్రీడాకారులకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ నల్లగొండ్ల సృజనలు మాట్లాడుతూ ఆటల పోటీల్లో క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఇలాంటి పోటీ లుఎంతగానో ఉపయోగపడతాయన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు నిరంతర సాధనతో విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి కనపరుస్తారన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోని 8మండలాల నుంచి సుమారు 52 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమన్నారు. క్రీడల్లో ప్రతిభకనపరిచిన విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలోఎంఇఒ మధుసూధన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.మాలకొండయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు నల్లగంగు ప్రభాకర్‌రెడ్డి, అంజయ్య, వెలుగోటి కృష్ణ, రజనీ విలాసిని, శీనుబాబు, మండాది తిరుపాలురెడ్డి, సుమలత, మాచర్ల , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసిపి జెసిఎస్ సచివాలయ కన్వీనర్లకు,గృహసారధులకు ఇన్సూరెన్స్ నమోదు శిబిరం



**ఉలవపాడు,సెప్టెంబర్21,ప్రభాతవార్త** ఉలవపాడు మండలం చాకిచర్ల గ్రామ సచివాలయ పరిధిలో సచివాలయ కన్వీనర్లకు,గృహసారధులకు ఇన్సూరెన్స్ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ వెలిచర్ల ధనకోటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వైసీపీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలని సచివాలయ కన్వీనర్లకు,గృహసార ధులకు రాష్ట్రవ్యాప్తంగా జీవిత భీమా కల్పించడం ఒక శుభపరిణామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మధురెడ్డి,సచివాలయ కన్వీనర్లు తోట రమేష్,సుదర్శి శ్రీధర్,సచివాలయం మహిళా కన్వీనర్ బెల్లం సౌజన్య,గృహసారధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లులో ఎస్సీ,ఎస్టీ, బిసిలకు రిజర్వేషన్ సీట్లు కేటాయించాలి



**కావలి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త** మహిళా రిజర్వేషన్ బిల్లులో ఎస్సీ,ఎస్టీ, బిసిలకు రిజర్వేషన్ సీట్లు కేటాయించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో గురువారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడారు. భారత ప్రభుత్వం లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రవేశపెడుతున్న 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు కేవలం 33 శాతం మహిళలకు కేటాయించడం వల్ల ఆ మహిళలు కోట్లాది రూపాయలు డబ్బులున్న మహిళలు మాత్రమేనన్నారు. భూస్వామి మహిళలు, రాజకీయ నాయకుల భార్యలు తప్ప పేద మహిళలకు ఎవరికి ఈ రిజర్వేషన్ వర్తించకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికే పార్లమెంటు సీటుకు 150 కోట్లు,అసెంబ్లీ సీటుకు 75 కోట్లు ఖర్చు పెట్టగల వారికి రాజకీయ పార్టీల వారు సీట్లు కేటాయిస్తున్నారన్నారు. రాజకీయ పార్టీలు మహిళా రిజర్వేషన్లలో ఎస్సీ,ఎస్టీ, బిసిలకు రిజర్వేషన్ వుండాలని మాట్లాడకపోవడం అన్యాయమన్నారు. మాయావతి పార్టీ కూడా మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. సమాజవాది పార్టీ మాత్రమే బడుగు వర్గాలకు మహిళా రిజర్వేషన్లలో భాగస్వామ్యం వుండాలని కోరిందన్నారు. భారత ప్రభుత్వం బడుగు వర్గాల అభిప్రాయాలను గౌరవించి అట్టడుగు వర్గాలైన పేద, దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల మహిళలకు ఇప్పుడు చట్టం చేయబోయే 33 శాతం మహిళా రిజర్వేషన్లలో భాగస్వామ్యం కల్పించాలన్నారు. ఇప్పటికే విధానమండలిలో రిజర్వేషన్ లేకుండా వుందన్నారు. అందులో అందరూ కోటీశ్వర్లు అని కోట్లు వుంటేనే ఆ సీట్లు ఇస్తున్నారన్నారు. రాజ్యసభలో కూడా రిజర్వేషన్ లేకపోవడం వల్ల భూస్వాములు, కార్పొరేట్లు వారి ఆస్తులు, కంపెనీలు కాపాడుకోవడానికి రాజకీయ పార్టీలకు 150 కోట్లు ఇచ్చి రాజ్యసభ సీటు కొనుకుంటున్నారన్నారు. 50 కోట్లు ఇచ్చి రాష్ట్రంలో ఎమ్మెల్సీ సీట్లు కొనుకుంటున్నారని తెలిపారు. ఈ విధంగా ప్రజాస్వామ్యం ధనస్వామ్యమైందన్నారు.జగనన్న ప్రభుత్వం బిజెపితో మిలాఖత్ అయి ప్రతి బిల్లుకు మద్దతు ఇవ్వడం ఘోరమైన విషయమన్నారు. కేసుల నుంచి తప్పించుకోవడానికే బిల్లులకు మద్దతు ఇస్తున్నారని తెలిపారు. మహేంద్ర,కె.రూప, మాధవరావు, శీనయ్య, జరుగుమల్లి విజయరత్నం, జలదంకి మాలి, లక్ష్మినరుసు, దయాకర్, ముక్కు మోహన్‌రావు, ఆత్మకూరు మోహన్‌రావు, మహేంద్ర, పి.శ్రీనివాసులు, గట్టుపల్లి రమేష్, యానాది సంఘం జిల్లా అధ్యక్షులు యాకసిరి కృష్ణయ్య పాల్గొన్నారు.

## కావలి నియోజకవర్గంలోని సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే

కావలి, సెప్టెంబరు 21 ప్రభాతవార్త కావలి నియోజకవర్గంలోని పలు సమస్యలపై కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి గురువారం అసెంబ్లీలో గళమెత్తారు. కావలి నియోజకవర్గంలో దాదాపు 47 కిలోమీటర్ల తీర ప్రాంతం వుందని ఈ తీర ప్రాంతంలోనే అనేక మత్స్యకార గ్రామాలు వున్నాయని తెలిపారు. ఈ గ్రామాలకు వెళ్లాలంటే తుమ్మలపెంటకు వెళ్లే ప్రధాన రహదారి అని తెలిపారు. ఈ రోడ్డు ద్వారానే సియం జగన్మోహన్‌రెడ్డి నిర్మించిన ఫిషింగ్ హార్బర్, రామాయపట్నం పోర్టు కూడా వుందని తెలిపారు. ఈ రోడ్డు చాలా దారుణంగా తయారైందన్నారు. కొంతమంది ప్రాణాలు కూడా కోల్పోవడం జరిగిందన్నారు. ఇటీవల కావలికి సియం జగన్మోహన్‌రెడ్డి వచ్చినప్పుడు ఆ రోడ్డు పూర్తి చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. కాంట్రాక్టర్ ఇంకా పనులు ప్రారంభించలేదన్నారు. ఈ రోడ్డును త్వరగా పూర్తి చేస్తే ఎంతో ఉపయోగకరంగా వుంటుందని తెలిపారు. కావలి పట్టణంలో సియం జగన్మోహన్‌రెడ్డి 55 కోట్ల రూపాయలతో ట్రంకురోడ్డు వైండింగ్ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ రోడ్డుకు మెటల్ అందుబాటులో లేనందున కాంట్రాక్టర్ పనులు నిలిపివేశాడన్నారు. దీనివల్ల పట్టణ ప్రజలు ఎంతో ఇబ్బందులు



పడుతున్నారన్నారు. ఈ రోడ్డుకు నిధులు కేటాయించి త్వరగా పూర్తి చేయాలని కోరారు. కావలి చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చేస్తే ఆ చెరువు కింద దాదాపు 8 చెరువులు వున్నాయని దాని ద్వారా 20 వేల ఎకరాలకు నీరు సరఫరా అయ్యే అవకాశం వున్నందున దానిని కూడా పూర్తి చేయాలని తెలిపారు. ఆర్వోపి కూడా పెండింగ్‌లో వున్నందున దీనిని త్వరగా పూర్తి చేయాలని కోరారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ దాదాపు 90 శాతం పూర్తి చేయడం జరిగిందని మిగిలిన 10 శాతం పనులు కాంట్రాక్టర్ నిలిపివేశాడని తెలిపారు. దానికి కూడా పూర్తి చేయాలని కోరారు.

## తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు తయారు చేసుకోండి

**ఉదయగిరి సెప్టెంబర్ 21ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని వెంగలరావునగర్ అంగన్‌వాడీ సెంటర్ పౌష్టికాహార మాసోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి సెక్టార్ సిడిపిఒ లావణ్య మాట్లాడుతు తక్కువ ఖర్చుతో ఎక్కువ శక్తిని అందించే పోషకాహారాన్ని ఎలా తయారు చేసుకోవాలో గర్భిణిలకు అవగాహన కల్పించారు.ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల నుండి అందిచే సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా గర్భవతులు,బాలింతలు ఏలాంటి ఆహారం తీసుకోవాలనే అంశంపై పూర్తి స్ధాయిలో వివరించారు.అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అయిన పలురకాల పౌష్టికాహారాన్ని పంపిణి చేశారు.ఈకార్యక్రమంలో మండల అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

